

# జీవిత సంగీత

రాజులక్ష్మి

"ఇక నిద్రపోరా బాబూ! నీతో పడలేకుండా ఉన్నాను." మీనాక్షి విసుగును వ్యక్తంచేస్తూ పదిగంటలు దాటుతూన్న గడియారాన్ని చూచింది. నిద్రలోనుండి లేచినందువల్ల ఎర్రగా ఉబ్బి ఉన్నాయి కళ్లు. ఆ గదిలో ఒకవైపు దూలాల మీదినుంచి క్రిందికి వ్రేలాడుతున్న ఉయ్యాల మంచంలో తెల్లటి పరుపుమీద అయిదారేళ్ల అబ్బాయి ఎందుకోసమో మొరాయిస్తూ కూర్చుని ఉన్నాడు. పడుకుంటావా? తన్నవా? అన్నట్లు చూసింది మీనాక్షి.

తిన్నగా మఠం వేసుకుని కూర్చున్నాడు అబ్బాయి "నాకు నిద్ర పట్టట్లేదే!" అన్నాడు అర చేతితో కాలి బొటనవ్రేలిని రాసుకుంటూ.

"ఎందుకేమిటి?" అన్నది మీనాక్షి.

"అన్నట్టు నీ కోసమని పాలు కాచి ఉంచాను—మరచిపోయాను. తెస్తానుండు." అల్మారా వైపు వెళ్ళబోయిన మీనాక్షి పాదాలకు బంధాలు వేశాడు:

"నా కొద్దు—ఒద్దు! పాలు నాకిష్టంలేదు." గోలచేశాడు.

"పోనీ, మెల్లగా ఊపుతాను హాయిగా పడుకో—ఊం. బంగారు దొరవి కదూ!" అన్నది మీనాక్షి లాలిస్తూ. సమాధానం చెప్పకుండా ఆమె చీర అంచువైపు చూస్తున్నాడు బాబు కళ్లు ఆర్పుతూ తెరుస్తూ. చివరకు గుటక మింగి ఏదో చెప్పడానికి ఉద్యుక్తుడైనంతలో మీనాక్షి వాణ్ణి బలవంతంగా పరుపుమీదకు ఒత్తిగించి ఉయ్యాల ఊపడం మొదలెట్టింది

ఎదుగుతున్న కుర్రవాడు—వేరే పక్క వేయించాలి ఇకనుంచి. ఉయ్యాలలో స్థలం చాలక వీడికి నిద్ర పట్టడంలేదు. అసలు నిద్ర కవకాశం లేకుండా చేస్తున్నాడు అనుకున్నది మీనాక్షి మగతగా ఆవులిస్తూ.

"అమ్మా!" మెల్లగా పిలిచాడు అబ్బాయి. వాడి చిన్నారి మోహంమీదకు వంగి అనునయంగా అడిగింది.

"ఊం—ఎందుకు నాన్నా?"

"నాకు పాట కావాలి."

"పాటా?" మీనాక్షి ఆశ్చర్యంనుంచి తేరుకొనటానికి ఒక నిముషం పట్టింది. ఇంతసేపటి వరకూ జరిగిన మారాం ఎందుకో అర్థమయింది కాబట్టే ఆమెకు ఆ ఆశ్చర్యం. వెనువెంటనే నవ్వు వచ్చింది

"పిచ్చి తండ్రి! ఇప్పుడు పాటేం వస్తుందిరా బాబూ! పడుకో!—రేపు పాడతాగా ...."

"ఊహూ." చేత్తో జుత్తు చెరుపుకున్నాడు.

87 వ పేజీ చూడండి

తనను శాసించడానికి వీ డెక్కడ పుట్టాడు? అనకున్నది మీనాక్షి—మొన్న—మొన్నటి వరకు జోల పాడితే గాని నిద్ర పోయేవాడు కాడు. ఒక రోజు ఎవరో చుట్టాలు వచ్చినప్పుడు కూడా పాడ మని వేధిస్తే, వాళ్ల ఎదురుగా పాడటానికి సిగ్గు వేసి గట్టిగా కోప్పడ్డది. అప్పటినుండి పాడమనేం దుకు కొంచెం బెదురుతున్నాడేమో గాని, పట్టు మాత్రం విడిచిపెట్టడంలేదు.—తను ఎప్పటి కప్పుడు వా డెందుకు మారాం చేస్తున్నాడో మరచి పోతుంది.

"అమ్మా! పాడవే!"

"ఇప్పుడు పాడలేను నాన్నా!.... గొంతుక రాదు. నీతో ఎలా ?"

"ఒచ్చు—నీ కన్నీ ఒచ్చు" ముద్దులు ఒలక బోస్తూ అన్నాడు.

అంతరాంతరాల్లో దాగిఉన్న ఏదో తలపు ఒక్క సారి వెలికి వచ్చి బాధ పెట్టింది. నిస్పృహతో ఏనాడో విడిచిపెట్టుకున్న ఆశను అనవసరంగా బల పరుస్తున్నాడు వీడు. విషాద—జలపూరితమైన మేఘం మీనాక్షి—ముఖాన్ని కొన్ని క్షణాలపాటు క్రమ్ముకుంది.. కన్నులు చెమ్మగిల్లాయి. తన కేం పాటలు వచ్చునని పాడమంటాడు ఈ అయిదేళ్ల వాడు ?

మీనాక్షి కళ్ళు తుడుచుకుని శూన్యంలోనికి చూస్తూ లాలిపాట ఒకటి పాడింది. ఎప్పుడు నిద్రపోయాడో ఏమో—నిండైన ఆ బుగ్గలలో అంతులేని ప్రశాంతత! ఆ గులాబీ పెదవులపై చెరిగిపోని చిరునవ్వు! మీనాక్షి అవధుల్లేని ఆనం దంతో పసివాడి బుగ్గలు చిదిమి ముద్దుపెట్టు కున్నది.

మీనాక్షి భర్త కేంప్ వెళ్లాడు ఆరోజే. నిద్రకోసం మంచంమీదకు ఒరిగిందే కానీ, నిద్ర పట్టలేదు మీనాక్షికి. ఆమె కలతపడిన మనసు కన్ను ముయ్యనివ్వకుండా అగాధాల్లోకి జారింది దేన్నో వెదుకుతూ. నిజానికి మీనాక్షికి లోటేమిటి? ఆమెకు ఏదో లోటు ఉన్నదంటే లోకం ఎంత మాత్రం ఒప్పుకోదు. సూక్ష్మంగా ఉన్నట్లున్నా తీక్షణంగా చూసే లోకపు కళ్లకు బాహ్యస్వరూపం తృప్తికరంగా కనిపిస్తే చాలు. నివసించటానికి బంగళా లాంటి యిల్లు ఉన్నదా లేదా ? దంప తులు అనుకూలురా కాదా ? అభిజాతులేనా ? విశిష్టమైన సాంప్రదాయమేనా వీళ్లది ?—తరు చుగా అటువంటి విషయాలే ఆలోచిస్తుంది లోకం—ఈ లోకపు విలోకనాలకు అంతరంగాలతో అంతగా అవసరం ఉండదు. అన్నిటినీ అధిగమించి మానవులకు ప్రత్యేకమైన అభిలాషలు ఉంటా యనేది ఎవరికి వారు ఎప్పుడో ఒక సమయంలో తెలుసుకునే విషయం. కళ పట్లనైనా, కర్తృ త్వంలో నయినా ఎవరి అభిరుచిని వాళ్ళు వదులుకో లేరు. మానవేతరులకు కూడా అటువంటి స్వభావం ఉంటుందేమో. కానీ, అది ఏనాడో అంతర్వాహితం గానే నిలచిపోయింది.

మీనాక్షి మనసులో అనేక రూపాలు ధరించిన ఆలోచనలు పరుగెత్తుతున్నాయి. సంగీతాన్ని చిన్న తనంనుండి ప్రాణప్రదంగా ప్రేమించిన గాన కళాభిలాషుల్లోను, ప్రేమించబోయే సంగీత రస జ్ఞుల్లోనూ మీనాక్షి లెక్కకు వస్తుంది. ప్రధాన మైన భక్తి ఆలంబనంతో గానపథంలో పయనించి

# జీవిత సంగీత

20-వ పేజీతరువాయి

ముక్తి పొందవచ్చునని త్యాగరాజుతోనూ, భక్తిని లక్ష్యంగా చేసుకుని సంగీతంతో దాన్ని సాధించి ముక్తి మార్గం చేరవచ్చునని స్వాతి—తిర్నాళ్ తోనూ కూడా ఏకీభవిస్తుంది మీనాక్షి.

మీనాక్షిని పరిపూర్ణత్వం గల స్త్రీగా ఆమెను చూచినవారందరూ భావిస్తారు. ముప్ఫయ్యేళ్లు ఉంటాయి ఆమెకి. కానైతే ఒకటీ—అరా లోటు పాట్లు ఉన్నా గానీ, ఎవరూ ఆ విషయాన్ని గమనించ లేరు. ఆమె అంతర్యంలో దాగిన లోటు ఎవ రికి కావాలి ?

గానాన్ని ఎంత ప్రేమించినా, భావించినా అది మీనాక్షికి లభ్యంకానిదయి.పోయింది. సంగీతాన్ని ఎలా అయినా సాధించా లనుకున్నది. అనేక విధాల ప్రయత్నిస్తే అవరోధాలే కలిగినయ్. పూర్వాకృత కర్మ అనేసే వాళ్ల సంగతి వేరు—అటువంటివారి గురించి ఆమె శ్రద్ధ వహించలేదు. తన బాధ తనది; తన వేదన తనది—భగవంతునితో అదే నివేదన. తన నుద్ధరించలేని వాళ్లతో చెప్పుకుని పరిహసింపబడటం దేనికి ? ప్రయోజన మేమిటి? అనుకునేది.

కాంతిమయంగా ఉండవలసిన మీనాక్షి కళ్లల్లో అప్పుడప్పుడు కొంతల నయనాల కాటుక రేఖలు చుట్టుముట్టుతాయి — అసామాన్యంగా కలిగే వెన్నెల జాలువంటి ఆమె ఆనందంలో కలుక్కు మనిపించేటటువంటి కారుచీకటి తలపు.

అల్లాంటి స్థితి యిప్పుడు మళ్లీ వచ్చింది.— ఇంటికప్పువైపు చూస్తూ ప్రక్కకు చేరబడిన మీనాక్షి అంతర్దృష్టిలో స్వల్పమైనా, గత జీవిత స్మృతులు అప్రయత్నంగా కదిలిపోయాయి.

* * *

అప్పుడు మీనాక్షికి సరిగ్గా పదకొండేళ్ళు ఉంటాయి.

ఒకరోజు ఉదయం బడికి వెళ్దామని పుస్తకాలు తీసుకు పెరటిదోవన తన స్నేహితురాలు హేమలత యింటికి బయల్దేరింది. ఆ పిల్ల వెళ్లే వరకీ గదిలోనుండి వెలువలికి వస్తున్న సమీరం మధురమైన సంగీతాన్ని కూడా మేళవించుకు వచ్చేస్తున్నది. తన స్నేహితురాలు అంత బాగా పాడటం ఎప్పుడూ వినలేదు మీనాక్షి. అలా ఆశ్చ ర్యాంబుధిలో మునిగిఉన్న మీనాక్షిని హేమలత ఒడ్డుకు చేర్చింది. అంతే కాకుండా తను కొత్తగా సంగీతం నేర్చుకుంటున్నదని శుభవార్త కూడా అందజేసింది. సంగీతం—మాస్టారు రోజూ వాళ్ల యింటికే వచ్చి నేర్పిస్తాడట—

ఇక ఆరోజు మీనాక్షికి ఒళ్లో పాఠాలు అర్థ మవనేలేదు. సంగీతమంటే ఏమిటో, దానిలోని సారస్యం ఏమిటో తెలియకపోయినా అదేదో నేర్చు కోవాలనే కాంక్ష మాత్రం ప్రబలిపోతూ ఉంది— ఇంటికి వెళ్లగానే అమ్మకు చెప్పాలి; చెప్పి ఎల్లా అయినా ఒప్పించాలి—ఒకవేళ కాదంటుందేమో; అయినా కాదనటానికి ఇందులో ఏముంది ? పాటే కదా, నేర్చుకోవా లనుకుంటుంది తను....

ఎన్నెనో ఊహ లల్లుకుంటూ ఇంటికి వెళ్లింది మీనాక్షి. అమ్మ ప్రేమతో పెట్టిన అన్నాన్ని తింటూ, ఎవ్వరికీ తెలియకుండా—రహస్యంగా అమ్మ చెవిలో చెప్పింది—హేమలత సంగీతం నేర్చు కుంటున్నదనీ, తనకూ్కడా నేర్చుకోవాలనుందనీను.

"వాళ్ళు గొప్పవాళ్ళు—సంగీతం ఏమిటి! సక లమూ నేర్చుకుంటారు. ఆ మాస్టారు ఏ ముప్ఫయ్యో, నలభయ్యో పుచ్చుకుంటాడు—నీ కెందుకు ఊరుకో" అన్నది అమ్మ. తింటున్న మజ్జిగ అన్నంలో చెయ్యి కడిగేసుకుని అలక సాగిం చింది. కన్నతల్లి కాబట్టి మీనాక్షి కోరికను తన కోరికగా భావించి, 'నీ పంతమే నెగ్గనీవే' అంది చివరకు.

మర్నాడు ప్రొద్దున్నే చక్కగా ముస్తాబయి మీనాక్షి స్నేహితురాలి యింటికి వెళ్లింది. సంగీతం మాస్టారు రాగానే తనకూ్కడా నేర్పించమని వినయం ఉట్టిపడుతూ అడిగింది. మేస్టారు నవ్వుతూ పేరేమిటి అని అడిగిన వెంటనే— 'మీనాక్షిదేవి' అని చెప్పింది సిగ్గుగా. 'మీనాక్షి' అంటే చాలదూ—దేవి కూడా ఎందుకు—చేంతా డులా అసహ్యంగా ఉంది అన్నా డతను. అతనికి





## పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన చర్యను గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళవివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసినతేదీ లగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు.1.25న. పై. లకు మాత్రము వి. పి. గా పంపగలము. వి. పి. ఛార్జీలు ప్రత్యేకం). దుష్టగ్రహములేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనిఎడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

**Pt. Dev Dutt Shastri, Raj Jyothishi (W. P.) JULLUNDUR CITY**



# క్రొత్త పెద్ద డబ్బా
# కాల్గేట్ బేబీ పౌడరు

ఎక్కువ పౌడరు...
ఎక్కువ పొదుపు...
సులభంగా పెట్టగల
క్రొత్త మూత!




పసిపాప యొక్క
లేత చర్మమునకు
ఉపశమనము కలిగించును!

SBP-6-2 TEL.


# జీవిత సంగీత

సంభైలోపున ఉంటుంది వయసు. ప్రతిదాన్నీ అపహాస్యం చేయడం అతని అలవాటు కాబోలు. మీనాక్షికి పౌరుషం ఎక్కువ. మాట—పడలేదు. దానికి తోడు కాస్త తొందరపాటు కూడా ఉంది. 'మీనాక్షి' కీ, 'దేవి' కీ ఉన్న లంకె ఏమిటో చెప్పాలనుకుంది. అందువల్లనే—కానీ, కొత్తదనం అడ్డుపడింది; విరమించుకుంది. అలా ప్రారంభమయింది; ఆ గురువూ, శిష్యురాళ్ల సమావేశం.

ఆరు నెలలు కాలచక్రపు పరుగులో వెనక్కు వెళ్ళిపోయాయి. అంతవరకూ మీనాక్షి ఆ సంగీతపు మాస్టారి గురుత్వాన్ని అంగీకరించి, తన శిష్యరికాన్ని భరించింది. ఆపైన ఆమె సహనం భగ్నం కావటం మొదలుపెట్టింది. అయితే సంగీతంలోని అమృత భరితమైన శక్తీ, అది హృదయానికిచ్చే ఎనలేని తృప్తీ అప్పుడప్పుడే మీనాక్షికి అర్థమవుతున్నది. ఆరోహణ, అవరోహణ క్రమాలూ—అవీ తెలుస్తున్నాయి సరిగ్గా. భావం గుర్తిస్తూ పాడటంలోని హాయి గమనించింది. ఒకరు పాడుతుంటే విన్నప్పుడు కలిగే అనుభవానికీ, తను పాడుకుంటూ పొందే అనుభూతికీ గల భేదాన్ని ఆమె గ్రహిస్తున్న రోజులవి.

గీతాలూ, స్వరజితులు ఆపి, కొత్తగా ఒక వర్ణం ప్రారంభించారు గురువుగారు. హేమలత దేన్నయినా గురువుగారు చెప్పిన తక్షణం గ్రహించేయకలదు. మీనాక్షికి అలాకాదు. ఎంతో కష్టపడి చెప్తే గాని, కపాట పట్టుబడదు — పట్టుబడితే మాత్రం తప్పుదారి పట్టించడం బ్రహ్మతరంకాదు.

ఆ రోజు వర్ణంలో ఒక కొత్త స్వరాన్ని క్రమంగా పలకడం ఎంతకీ వచ్చిందికాదు మీనాక్షికి.

గురువుగారు కోపం తెచ్చుకుని "ఏదీ, హేమలతా! నువ్వు పాడు ఆ ముక్క" అన్నారు.

హేమలత చురుకుగా అందుకుని అందంగా పలికించి నవ్వింది.

"ఇకనైనా సరిగ్గా అనగలవా ?" ప్రశ్నించారు మాస్టారు మీనాక్షివైపు చూస్తూ. మీనాక్షి భయంభయంగా మొదలుపెట్టింది. 'నిపమ .... గరిస.... నిపమ పనిసరి....ని' అనేటప్పటికి రాగానికి అపస్వరం రావడమే కాకుండా, గొంతు బొంగురుగా తయారయింది.

మేష్టారు విసుక్కుంటూ లేచి నిలుచున్నారు. "రేపు చెప్తాలే మీనాక్షి మళ్లీ—" అని వెళ్లిపోతూ, "ఎలా అయినా మీరు విద్యను వెంటనే పరిగ్రహించలేరు" అన్నారు తనలో తనుగా. కాని మీనాక్షి వింది ఆ మాటలు. అసలే ఆవిడ పౌరుషానికి ప్రధానిలాంటిది. ఆ గురువుగారికి, తనకూ ఉన్న ఋణం ఆనాటితో చెల్లించింది.

మానడమైతే మానిందేమో గాని, మామూలుగా రోజూ బడికి వెళ్లివచ్చే మీనాక్షికి గుడిగంటలు వినిపించినా, గీతాలుగా అనిపించేవి. పైరన్‌మోత కూడా సంగీతాన్ని తలపింపజేసేది. అర్ధాంతరంగా ఆగిపోయిన సంగీత సాధన అంతర్ముఖంగా మరింత కుతూహలాన్ని రేకెత్తించింది.

మీనాక్షి మళ్లీ అమ్మదగ్గర చేరింది— తనకు మంచి మాస్టారి దగ్గర నేర్చుకోవాల నంది వాకబు చేయించగా ఆడుళ్ళో ఇద్దరు సంగీత విద్వాంసు

తను ?— ఆలోచనలతో నలిగిపోయింది కళ్లల్లో నీళ్లు కరువయ్యేవరకు ఏడ్చింది. భగవంతుణ్ణి దూషించింది—తన జన్మను ద్వేషించుకొంది. ఇన్ని సమస్యల మధ్య, అంత విచారంలో క్రమంగా ఆరోగ్యాన్ని కోల్పోనసాగింది మీనాక్షి. అయితే మీనాక్షి భర్త ఆమె విషయంలో ఏ మాత్రం అశ్రద్ధ చేయలేదు. భార్య వ్యాకులపాటు పోగొట్టటానికి అనేక ప్రయత్నాలు చేసి డాక్టర్లతో స్వయంగా సంప్రదించి వెంటవెంటనే బలపూర్ణత కలిగించే ఆహారమూ, టానిక్‌లూ ఇప్పించి త్వరలోనే ఆమెను తిరిగి మనిషిగా చేయగలిగాడు. ఆమె మనోవికాసం కోసం నిత్యమూ అనేక ప్రదేశాలు త్రిప్పాడు. అతని ప్రయత్నఫలంగా మీనాక్షి హృదయ దౌర్బల్యం పోయి నిబ్బరం అలవడింది. తనకొరకు కాకపోయినా తనమీదట్నా ఉన్నవారి కోసమైనా అన్నం తింటూ, ఈ ప్రపంచంలో ఉండాలి అనే వైరాగ్యభావం ఉదయించింది—

జీవితం అనే ప్రణాళికను ఎందుకు నిర్వహిస్తున్నాడు భగవానుడు ? అందువల్ల అతనికి కలిగే ఆనంద మెటువంటిది ?— ఈ సృష్టి విశ్వకర్తకు నికుంజ—కేళిలా ఉంటుందట.... కావచ్చు! కానీ, మానవ హృదయాలు ఎంత ఖేదాన్ని అనుభవించి సహిస్తుంటాయి. ఆ బాధ భగవంతుడికి తెలుసా నిజంగా?— మానవుడు మొదట బ్రతుకంత సుఖమయమైనది మరొకటి లేదనుకుంటాడు— కొన్నాళ్లకి బ్రతుకంటే ఏమిటని ప్రశ్నించుకుంటాడు. మనస్సు పరిణతి చెందుతున్నకొద్దీ, జీవితాన్ని అధికంగా వాంఛించడం మానుకుంటాడు. ఏదేమైనా, ఒకరిని చూస్తూ ఒకరు బ్రతకడమే జీవితానికి అర్థం కాబోలు.

గంటలకొలది ఆలోచించడం మీనాక్షికి అలవాటయింది. మళ్లీ పిల్లలు కలగలేదు ఆమెకి. కొన్ని దీర్ఘ నిశ్వాసాల మధ్య జీవితం అలాఅలా గడచిపోతున్నది.

పది గంటలు దాటిన ఒక రాత్రివేళ తలుపులు చేరవేసి, కొత్తగా వచ్చిన 'సంగీత దర్పణ' గ్రంథం తిరగవేస్తూ కూర్చుంది— భర్త ఉద్యోగరీత్యా పై ఊరికి వెళ్లాడు. అతను రాత్రికి రావలసి ఉండడంచేత ఎదురు—చూస్తూ కూర్చున్నది. ఇల్లంతా నిశ్శబ్దాన్ని ఏలుతున్న సమయం.

తలుపులు తెరచి మళ్లీ మూసిన శబ్దం అయింది. భర్తకదా అనే ఉద్దేశంతో తలఎత్తి చూచిన మీనాక్షి దిగ్భ్రాంతితో క్షణంపాటు చూపులు కదపలేకపోయింది. ఆమె ఆశ్చర్యానికి కారకురాలైన పాతికేళ్ల కాపు—యువతి వచ్చి హఠాత్తుగా కాళ్లను చుట్టుకొంది— అంతే కాకుండా వలవల ఏడవటమే ప్రారంభించింది. మీనాక్షికి ఆ యువతి తెలుసు. అయినా ఈ పరిస్థితి కెందుకొచ్చిందో తెలియలేదు— అర్థంకాలేదు. ముఖ్యంగా ఆగంతుకురాలి చేతుల్లో నిద్రపోతున్న పసిబిడ్డ మీనాక్షిని ఆకర్షించాడు. ముద్దులొలికే బిడ్డ మొహం చూస్తూ ఏ తల్లి అయినా కంటనీరు పెట్టగలదా ?

—చప్పున ఆమె చేతుల్లో నలిగిపోతున్న అబ్బాయిని తన చేతుల్లోకి తీసుకుని పరుపుపైన పరుండబెట్టింది. తన పాదాలదగ్గర దుఃఖిస్తూ కూర్చున్న యువతి—భుజాన్ని స్పృశిస్తూ—

"ఏం ! గౌరీ! ఎందు కేడుస్తున్నావ్ ? నేనేదో

# జీవిత సంగీత

తీర్చగలనన్నట్టు వచ్చావు— నీ బాధ ఏమిటో చెప్పు ముందు" అన్నది.

ఆమె అన్నది వెక్కుతూ, "మీరు నన్నెరగక పోయినా, మీ పరువు—ప్రతిష్ఠ, మంచితనం నా కెరికే తల్లీ ! ఆ ధైర్యంతోనే ఈడ కొచ్చినాను." తల వంచుకుంది.

"అయ్యో ! నువ్వు నాకు తెలియకేం గౌరీ ! కాకపోతే, నీ పేరు నా కెలా తెలుస్తుంది ? చాలాసార్లు నిన్ను వీధిలో చూశాను. నీ అందానికి ఆశ్చర్యపోయాను కూడా. ధనవంతులం అయినంత మాత్రాన బీదవారిని కన్నెత్తి చూడమనుకుంటున్నావా ? పిచ్చిదానా !" అంది మీనాక్షి.

గౌరి ఒక నిట్టూర్పు విడిచింది.

"ఏటో ! ఎంతందముంటే ఏంటమ్మా ! పురుసు డనురాగం లేకపోయేక" తిరిగి కళ్లు తుడుచుకుంది.

"సరే, నీ కష్టమేమిటో చెప్పు మరి; సాధ్యమైతే ఏదో సహాయం చేస్తాను."

"ముందు నా కత యినండి అమ్మగోరూ !.... మీ రొప్పుకోకుంటే నా గతేటవుద్దో ?"

"చెప్పు మరి"

"తల్లీ ! ఏడాదిక్రితం చయిత్ర మాసంలోనండి ఈ బిడ్డ నా కడుపున పడ్డది. ఎంత దురదృష్టమంతుడై పుట్టినాడో గాని, ఈడి తండ్రి కన్నోణ్ణి ఓ కంటయినా చూడలేదు— పైగా మలుపీధిలో ఉన్న మాయలాడిమీద మనసు తిరిగి, నావైపు కూసింతగా ఉన్న చూపుకూడా మానాడమ్మా— జోతిస్కుణ్ణడిగితే 'నీ కర్మ' అన్నాడు. కానీ మావోడి చేష్టలేవీ నన్ను...." గౌరి ఆపుకోలేని దుఃఖంతో చెరగు నోట్లో కుక్కుకున్నది. మీనాక్షికి అర్థమయింది. ఓదార్పలేక నిస్త్రాణతో ఉన్నదున్నట్టుగా కూర్చుంది ఆ దృశ్యాన్ని చూస్తూ. కొంతసేపటికి గొంతులోని బాధనంతనూ దిగమ్రింగుతూ, మళ్లీ చెప్పనారంభించింది గౌరి:

"ఆ డెంత నిరాదరన చేసినా భరించినాను. నిన్న మాపటేల ఒక విషయం విన్న నేను మరి సముదాయించుకోలేకపోయినానమ్మా ! ఆ ముగ్గురు మొగుళ్ల ముగత నా బిడ్డని కూడా తన దగ్గరికి తెచ్చేమని ఆరడిచ్చిందట— అకాణ్ణించి నాకు తిండి సయించదు— కునుకు రాదు. మా కులాల్లో సవితిపోరు తలుచుకుంగానే నా ఒళ్లు జలదరించిపోయింది తల్లీ !— రేపు నా బిడ్డని కోర్టులో పెట్టయినా తీసుకుంటడు.... ఏమి సెయ్యను.... దిక్కు తోచదు...."

ఆ మాటలో మీనాక్షికి ఉత్సాహం వచ్చింది. ముందుకు ఒరిగి, "ఇక నువ్వు భయపడకు గౌరీ ! నీ భర్త అల్లాంటి పెంకి—పనులు చేస్తే కోర్టులో పెద్దపెద్ద వాళ్లను నీ తరఫున ఉంచి, నీ కొడుకు నీకే దక్కేటట్టు చేయిస్తాను. సరేనా ?" ఆత్రుతగా అడిగింది.

గౌరి మొహంలో నిరాశ పోలేదు. కాలి మట్టెను చేత్తో తడుముకుంటూ ఎటో చూస్తూ అన్నది :

"అన్నీ ఆలోచించానమ్మా ! పగ—పట్టాడంటే ఏనాడో కన్నవాణ్ణే మింగేసే కర్కోటకుడు. కట్టుకున్న భార్యనే అభిమానించనోడు, ఆదరించనోడు కొడుకును చంపలేకపోతాడా— అదుణ్ణి తల్లీ ! నే నొకవిషయం అడుగుతాను— మీ ఇష్టం చెప్పుతారా అమ్మా ?...."

"అలాగే చెప్పు; చూద్దాం."

"ఎందుకో ఈ సంగతి తమర్నడగడానికే నా ఒల్లొనుకుతుంది.... అయినా చెప్పకుండలేను! అమ్మా !...."

"గౌరీ ! ఆగిపోయావేం ?"

"నా బిడ్డకు యింత ముద్ద పెట్టి మీ యింట్లో.. మీ యింట్లో ఒకడిగా చెప్పి.... మీ పాదాలదగ్గర పోసించగలరా తల్లీ !.... చెప్పరూ ?" ఆశగా మీనాక్షివైపు చూచింది.

(సశేషం)



"ఏమిటోయ్, నువ్వు మా కెవరితోనూ చెప్పకుండా మేకులు పరుపు పెట్టించావుట!"

# జీవిత సంగీత

రాజ్యలక్ష్మి



(గతసంచిక తరువాయి)

మీనాక్షి—నోట మాట రాలేదు. గౌరి అభిప్రాయం తెలుసుకున్న తర్వాత కొంతసేపటివరకూ నిశ్చేష్టతతో ఉండిపోయింది— ఆలోచించింది ఆవిడ.

ఆరిపోతున్న గౌరి—చెంపలపై తిరిగి అశ్రుప్రవాహం—

"అమ్మా ! నా కడుపున పుట్టినాడన్న మాట తప్ప ఇంకో పాప మెరగడమ్మా— కులయినాము దన్న కొదవే గాని, నవ్వడం ఏడవడం తప్ప మరో చెడ్డపని రాదమ్మా ఈడికి— నొఖరుగా అడు మీఇంట్లో పడిఉంటే చాలు; నా గుండె చల్లగా ఉంటది...."

తన మౌనంతో అంతసేపూ గౌరిని ఎంత కష్టపెట్టిందో తెలుసుకుంది మీనాక్షి.

"గౌరి, ఏడవకు ! కులభేదం నాకు లేదు. చెప్పుకోవాలంటే మాకన్నా ఉన్నత కులాలవాళ్ళు ఎందరో ఉన్నారు.... అదికాదు. నీ కొడుకును పెంచ మంటే, రహస్యంగా ఎలాగో మావాడిగా చెప్పి పోషించగలను. కాని, వాడిని నేను మాత్రం కష్టాలు పెట్టకుండా ఉంటానని ఎలా అనుకున్నావు ?"

జలజల కురుస్తున్న వానలో సూర్యకాంతిలా గౌరి—కళ్ళల్లో వెలుగు వచ్చింది.

"అలా అన బోకండమ్మా ! మమ్మల్నీ మిమ్మల్నీ ఒక భగవంతుడే ఒక్కవిధానే పుట్టించినాడు. మాకైతే అదృష్టంకొద్దీ గేనం వస్తే వస్తది— మీలాటోళ్ళకి తల్లితండుర్లే చిన్నకాలంనుంచి గేనం బోధిస్తారు. మీ రెంత కష్టపెట్టినా నా కొడుకు సుఖపడగలడమ్మా !"

"గౌరి! నీ ఆలోచన అద్భుతమైనది. సరే! మరి నువ్వెక్కడికి కెళ్తావు— మీలో మారు—మనువు కెళ్తారుకదూ ?"

గౌరి వేదాంతినిలా నవ్వింది: "ఎక్కడికో పారిపోతాను; ఇష్టమైతే నచ్చినోణ్ణి పెళ్లి చేసుకుంటాను. బతుక్కు కష్టమైతే ఏ రైలుకిందనో బుర్రెడతాను— నా కేమిటమ్మా! ఆడు సుఖపడితే చాలు...."

తోటి ప్రాణి జీవిత సమస్యను పరిష్కరించ లేక మీనాక్షి బాధపడింది. 'ఎటువంటి పరిస్థితులోనైనా చచ్చిపోయే ప్రయత్నం చెయ్యకు' అనాలనుకుంది మీనాక్షి; కాని— గొంతుపెగిలి రాలేదు— మనసు బంధంవేసింది. 'అవును; బ్రతికి ఏం చెయ్యాలి అప్పుడు' బేల హృదయాలు అనలే తట్టుకోలేవు— అదంతే !

"వెళ్ళొస్తానమ్మా! మీరు నాకు చేసిన సాయానికి ఎన్ని జన్మలెత్తినా ఋణపడి ఉంటాను !" దీనంగా చూస్తూ గద్గదికంగా అంది గౌరి.

సుందర్రావు సైకిలుమీద బయలుదేరాడు. దారి—పొడుగునా అతడి మనస్సులో ఏవేవో ఆలోచనలు పరంపరలుగా ప్రవహిస్తూనే ఉన్నాయి. అంత దూరంలో పొడివరం కన్పించగానే, అతడి మనస్సులో యిదమిత్థమని చెప్పలేని భయం కలిగింది. తాను వెళ్లి ఎటువంటి ఘోర దృశ్యం చూడటం గాని, ఘోరవార్త వినటం గాని జరుగుతుందోనని భయపడసాగాడు. అతడి మనస్సెందుకో కీడునే శంకించసాగింది. అతడి హృదయావేదన, సైకిలు వేగం హెచ్చినవి. నరసింహులు—గుడిసె ప్రాంతం చేరి, అక్కడ గుంపుగా చేరిన గ్రామస్థులను చూడగానే, అతడి శరీరం కంపించింది. సైకిలు దిగాడు. అతడికి జరిగిపోయినది తెలిసిపోయినట్లయింది. అక్కడివారందరూ విచారగ్రస్తులుగా ఉన్నారు. గుంపు మధ్యలోంచి ఆర్తనాదం వినబడుతోంది. సుందర్రావు సైకిలుకు స్టాండు వేసి, గుంపులోకి బయలుదేరాడు. ఎవరో పెద్దింటి యువకుడని దారి యిచ్చారు. గుంపు మధ్యలోకి వెళ్లి, ఎదురుగా కన్పించిన దృశ్యం చూడటంలో అతడి కళ్లు చెమర్చినవి.

అక్కడ నరసింహులు-భార్య-మృతశరీరం పడివడి అయిదేళ్ల పసివాడొకడు "అమ్మా, అమ్మా" అంటూ ఏడుస్తున్నాడు. అతడిని యువతలకు లాక్కొచ్చినా, పెనుగులాడి వెళ్లి తల్లి—మృతశరీరంపైనే వాల్తున్నాడు. అంతమంది ఉన్నారనే భావనయినా లేకుండా, సుందర్రావు కంటివెంట కారే నీరును తుడుచుకొన్నాడు. గిరుక్కున వెనక్కి తిరిగాడు. ఇతడి హృదయం ఘోషించసాగింది. "నామూలంగానే యిదంతా జరిగింది. నేను నరసింహులును పట్టుకోకుండా ఉంటే, ఇది జరిగేది కానేకాదు ..." అనుకొంటూ, బయటికొచ్చి కొద్ది దూరంగా నిల్చున్నాడు.

సుందర్రావుకు అక్కడినుండి కదలటానికి మనస్సొప్పలేదు. అట్లాగే నిల్చున్నాడు. తల్లిలేని ఆ బాలుడి గతి ఏమిటి ? తానే వాడిని మాతృహీనుణ్ణి చేశాడు ......

గ్రామస్థులు మృతశరీరానికి అంత్యక్రియలు జరిపించారు. అప్పటిదాకా సుందర్రావు అక్కడినుంచి కదలనేలేదు. ఇత డెవరు ? ఇక్కడెందుకున్నాడని ఒకళ్లిద్దరు ప్రశ్నించుకున్నారు గాని, వాటి జవాబులకోసం ఎవరూ ప్రయత్నించలేదు. యాంత్రికంగా తానూ గ్రామస్థులతోపాటు అంత్యక్రియలకు హాజరయి దూరంగా నిల్చున్నాడు .....

అంత్యక్రియల తరువాత ఆ బాలుడి చెయ్యి పట్టుకుని నడిపిస్తున్న వృద్ధుణ్ణి ఉద్దేశించి "వీడికి ఎవరూ లేరా తాతా" అని అడిగాడు.

"ఎవరున్నారు బాబూ ? ఆ దేవుడే శరణ్యం" అన్నాడు వృద్ధుడు ఆకాశంవేపు చేయి చాపి.

"మరి వాడి గతేమిటి ?"

ఈ ప్రశ్నకు ఆ వృద్ధుడు సమాధానం చెప్పలేదు.

సుందర్రావు ఆకస్మాత్తుగా, "వీడిని నాతో పంపిస్తారా తాతా ? తెనాలి తీసుకువెళ్లి అనాథాశ్రయంలో చేర్పిస్తాను" అన్నాడు.

మొదట ఆ తాత ఈ ప్రశ్నకు తెల్లబోయినాడు. కాని, తేరుకొని "మీరు తీసుకు వెడతారా బాబూ ?" అన్నాడు.

"అవును తాతా! వాడి బాధ్యత నేను తీసుకుంటాను."

తాత సమాధానం చెప్పేలోపలే ప్రక్కనే ఉన్న మరో యిద్దరు "పంపించు ఎంకన్నా! ఇక్కడుంటే వాడు అడుక్కుని తినటమేగా. అడి కెడితేనన్నా బాగుపడతాడేమో ?" అన్నారు.

తాత అంగీకరించాడు.

ఈ సంగతి క్షణంలో ఊరంతా పాకిపోయింది. చాలామంది చోద్యం చూడటానికి వచ్చారు. గ్రామమునసబు వచ్చి, "మీరు వీడిని తీసికెడతారా ? మీరు ఎక్కడుంటున్నారు ?" అని అడిగాడు.

"మాది గుంటూరులెండి. ఊరికే ఈ పల్లెటూళ్లో తిరగటానికి బయలుదేరితే, ఈ సంగతి తటస్థపడ్డది. చేతనయిన సహాయం కదా అని చేస్తానన్నాను" అన్నాడు సుందర్రావు.

గ్రామ-మునసబు తృప్తిపడ్డాడు. బాలుడికి ఉన్న వాటిలో మంచి దుస్తులు వేసి తీసుకొచ్చారు. ఇంకేదో మాట యివ్వబోతే, "అవి అక్కరలేదులెండి; అక్కడివాళ్లే చూసుకుంటారు" అన్నాడు సుందర్రావు.

అయిదేళ్ల బాలుడి మొహం దుఃఖంతో నీరసించిఉన్నా, చూడటానికి బాగున్నాడు. సుందర్రావు అతడిని సైకిలు ముందుభాగాన కూర్చోపెట్టి, గ్రామస్థులు అచ్చెరువొందుతూంటే, బయలుదేరాడు.

సుందర్రావు ఇల్లు చేరేసరికి పన్నెండుగంటలయింది. సుందర్రావును చూడగానే, సరోజ పరుగెత్తుకొచ్చి, "అన్నయ్యా, అన్నయ్యా! మరే ? ఒక సంతోషవార్త చెబుతాను. ఏమిస్తావు ?" అని, ఈ అబ్బాయిని చూసి "వీడెవడు ?" అన్నది.

సుందర్రావు, "ముందు ఆ సంతోషవార్త చెప్పు. బాగా సంతోషమయినదయితే, చీర కొని పెడతాను ..... " అన్నాడు.

సరోజ తన వెనుక దాచిన కవరు తీసి ఇచ్చింది. సుందర్రావు తీసి చదువుకొన్నాడు.

సర్వీసు కమిషను సెలక్షను !! కాకినాడలో కలెక్టరాఫీసులో నియమించారు ......

"నాన్నా" అంటూ, సుందర్రావు యింట్లోకి పరిగెత్తాడు. అతడి వెనకాలే ఆ అబ్బాయి పరుగెత్తాడు. సుందర్రావుతో కలిసి ప్రయాణం చేసిన ఈ కొద్ది సమయంలోనే ఆ అబ్బాయికి, ఇతడికి ఆంతర్యం ఏర్పడ్డది.

కోటేశ్వర్రావు కొడుకుని చూస్తూనే, చిరునవ్వు నవ్వాడు: "నీ కోరిక తీరింది కదట్రా? ఇదిగో, ఈ రిజిస్టర్డుపోస్టు రసీదు సంతకం చేసి పోస్టుమాన్ రాగానే ఇవ్వు. దాంతోపాటు ఒకటో, రెండో రూపాయలు ఇవ్వు .... అరె, ఈ కుర్రవా డెవరు ?" అన్నా డాయన ఆశ్చర్యంతో.

"నరసింహులు—భార్య చచ్చిపోయింది నాన్నా. ఆ పాపంలో నా భాగం కూడా ఉన్నది కదా ? అందుకని, ప్రాయశ్చిత్తంగా వాడి కొడుకుని తీసుకొచ్చాను. ఇకముందు వాడు నా తమ్ముడుగా పెరుగుతాడు; ఆ బాధ్యత నాది" ఆవేశంగా చెప్పాడు సుందర్రావు.

కోటేశ్వర్రావు నోట్లోంచి మాట పెగల్లేదు.

"ఏం నాన్నా ? నేను చేసింది తప్పా ? వీణ్ణి తల్లిలేనివాడిగా చేసింది నేను కదా ?"

"నువ్వు చేసిందేముందిరా ? వాడి ఖర్మే వాణ్ణి అట్లా చేసింది. కాని, నువ్వు చేసిన ఈ పని మటుకు గొప్పది" అన్నారు కోటేశ్వర్రావు కళ్లు తుడుచుకుంటూ. ★

# జీవిత సంగీత

12 వ పేజీ తరువాయి

మీనాక్షి లేచి, గౌరి—భుజాన్ని దగ్గరకు తీసుకుంది. ఇద్దరి వయసూ ఒకటే. భగవంతుని సృష్టిలోని సమత్వమే అక్కడ నిలిచింది గాని, మానవులు కల్పించుకున్న అంతరాలక్కడలేవు.

"గౌరీ ! నీ కొడుకు పేరేమిటి ?" మీనాక్షి అడిగింది.

సన్నని ఒణుకుతో "ఏడు—కొండలని పెట్టుకుంటిని—మీ యిష్టమొచ్చిన పేరే పెట్టుకుని పిలుచుకోండి తల్లీ" అని కొడుకు నొకసారి ఎత్తుకొని కన్నీరు కార్చింది. ఇక అక్కడ నిలవలేక ఆ అబ్బాయిని మీనాక్షి—చేతుల్లో వదిలిపెట్టి దట్టమైన చీకట్లోకి దూసుకుపోయింది గౌరి. ఇతరులలోకి తన హృదయాన్ని చొప్పించి వారి వేదనలను తానై తెలుసుకొనే మీనాక్షి కళ్లు అశ్రువులతో నిండిపోయాయి. చేతిలోని బిడ్డను హృదయానికి హత్తుకున్నది. ఈ కొత్తరకపు బాధ్యత చివరకు ఏమవుతుందో అనే దిగులు కూడా అలుముకున్నది ఆమెలో.

* * *

ఉయ్యాలలోని బాబు కలవరించాడు. గత జీవితాను స్మరణలో గంటలెన్ని గడుస్తున్నాయో యోచించని మీనాక్షికి స్పృహ వచ్చింది. 'ఈ రామకృష్ణుడి భారం తనపైన వేసుకుని సుమారు నాలుగు సంవత్సరాలు దాటి మరొకటి నడుస్తున్నది. రామకృష్ణ అని—తను పెట్టుకున్న పేరు. ఆమధ్య ఒక ప్రవాదం బయల్దేరింది—గౌరి ఎవరితోనో లేచిపోయి ఉంటుందని దాని సారాంశం. ఈ మధ్యలో తను రామకృష్ణుని పెంచుకుంటున్నట్లు తెలిసిన కొందరు కుల—ప్రసక్తి తెచ్చి గుట్టు లాగాలని చూచారు. తను కులస్థురాలని ఖచ్చితంగా చెప్పింది; అబద్ధం మంచికి మార్గదర్శకమైతే దాన్ని నొక్కి వక్కాణించొచ్చు అని తను నిశ్చయించుకున్నది దృఢంగా.

—'ఇప్పటివరకు ఇలా జరిగింది. ఇంకా ఎన్నాళ్లో ఈ అనుబంధం' అనుకుంటూ మీనాక్షి కళ్లు మూసుకుని నెమ్మదిగా నిద్రలోకి జారిపోయింది.

* * *

సుమనోహరమైన సాయంకాలం. చుట్టుపట్ల దగ్గర—దగ్గరగా ఉన్న ఇళ్లు తప్ప ఆ వీధిలో చెట్లూ చేమలూ ఎక్కువగా లేవు. ఆ యిళ్ల వరసల్లో పెద్ద పెద్ద భవనాలూ ఉన్నాయి— చిన్న మండువా లోగిళ్లూ ఉన్నాయి. ఇళ్ల వెనుక ఎత్తుగా పెరిగిన కొబ్బరిచెట్లు, పనసచెట్లూ— సూర్యాస్తమయానంతరం ఆకాశం ధరించిన విచిత్ర వర్ణంలో నీడలవలె కనిపిస్తున్నాయి. మీనాక్షి ప్రహరీ గేటు నానుకుని రామకృష్ణకోసం నిరీక్షిస్తున్నది. రామకృష్ణకు ఏదేళ్లు దాటుతున్నా, వాడికే ఆపద ఏ క్షణంలో ముంచుకొస్తుందో లని ఆమెకి ఎనలేని భయం. అనుభవంలోని దురదృష్ట సంఘటనలు

న్నావే అనుక్షణం భయం కలిగి కలవరపడుతుంది. తన అదృష్టహీనత, ఆవేదన అతన్ని చుట్టు కుంటాయేమో అని అన్నివేళల విచారిస్తూ కూర్చుం టుంది.

వీధిలో దీపాలు వెలిగాయి. ఆకాశంలో ధవళ కాంతి ఇంకా పూర్తిగా పోలేదు. మలుపువైపే దృష్టి నిలిపింది మీనాక్షి. 'ఎందుకింత ఆలస్యం చేశాడు కుడుకు ?'— విలంబన జరుగుతున్నకొద్దీ కళ్లల్లో

# జీవిత సంగీత

రామకృష్ణ రూపమే, అతని పెంకి చేష్టలు, ముద్దు పనులే తిరుగుతున్నాయి— మొన్న పండుగనాడు కాబోలును తలంటుతుంటే, గారాబం ఒలక బోస్తూ అడిగాడు— 'అమ్మా ! నేను సంగీతం నేర్చుకుంటానే' అని. తనకు ఆశ్చర్యంవేసింది. తను చెప్పకుండావే సంగీతం గురించి ఈ చిన్నవాడి కెలా తెలిసింది ? ఎక్కడ నేర్చుకుంటానంటాడు ?' అని వెయ్యి ప్రశ్నలు తలెత్తాయి. అయినా సమస్యలన్నీ అణచుకుని— "ఇక ఆ ఊసెత్తకు; మన బ్రతుకులకు సంగీతమూ వద్దు; సాహిత్యంవద్దు; బుద్ధిగా బడికెళ్లి చదువుకో" అని గట్టిగా మందలించింది. ఆ రోజంతా వాడిమొహం—పాపం—వాడిన మొగ్గలాగేకనిపించింది.

కాకపోతే— తన ఆనందం కోసమని వాడిపై అధికారం చూపడానికి తన కొడుకైనా కాదు, రామకృష్ణ. అచ్చిరాని ఆకాంక్షను మొదట్లోనే తుంచేయడం మంచిది. తన దగ్గర పెరుగుతున్నందుకు తన గతే వాడికి పట్టకూడదు. పాపం ! ఏ మారు మూల ఉన్నా, తన బిడ్డకు సుఖాన్నివ్వమని భగవంతుణ్ణి కోరుతూ ఉంటుంది కన్నతల్లి హృదయం—ప్చ్. గౌరి...అది దేవకి అయితే, తను యశోద కాబోలు— నవ్వుకుంది మీనాక్షి.

ఆలోచనలు ఆపి, వీధి కొసకు చూచింది. దూరంగా మసక—వెలుగులో రామకృష్ణలా కని పించాడు. గేటుచువ్వలుపట్టుకుని మరికొంతవ[illegible]కు ఒరిగి పరీక్షగా చూచింది. ముందు ఎవరో ఒకా యన చేతిలో పేముబెత్తాన్ని ఆడించుకుంటూ వస్తున్నాడు; వెనకాల పుస్తకాలతో తలవంచుకొని నడుస్తున్న రామకృష్ణ.

ఎవరాయన ? అనుకుంటూ లోపలికి వెళ్లింది. అయిదు నిముషాల్లో ఇద్దరూ గదిలోకి వచ్చారు. రామకృష్ణ, ఆ పెద్దాయన వెనకనుంచి ముందుకు రాడాయె. ఆయన స్కూల్లో మాస్టారయి ఉంటారు. వీడేదో తప్పుచేసి ఉండాలి అనుకుంది మీనాక్షి. పమిట నిండుగా కప్పుకుని, కుర్చీ ఒకటి ఆయన—ముందు వేసి "తమరూ ?...." అన్నది ప్రశ్నార్థకాన్ని సూచిస్తూ.

ఆయన కుర్చీలో ఆసీనులై కొంతసేపు ఆగి తర్వాత గొంతు సర్దుకున్నారు.

"ఈ అబ్బాయి మీవాడే కదూ ?"

"అవునండీ ! ఏం— ఏం చేశాడేమిటి ?" ంగారుగా అడిగింది మీనాక్షి. ఆయన రామకృష్ణ వైపు ఒక్కక్షణం చూసి మరొకతడవ గొంతు సర్దుకున్నారు.

* * *

"ముందు నా గురించి కొంత చెప్పాలమ్మా నా పేరు లక్ష్మీనారాయణమూర్తి. ఈ ఊర్కి నేను వచ్చి సుమారు నాలుగేళ్లు అవుతుందన కుంటాను— సరిగ్గా గుర్తులేదు. నాకు సంగీతం వచ్చు. ఆంధ్రదేశంలో నా కేదో బిరుదు కూడా ఇచ్చారు. అవన్నీ జరిగినాక ఇక్కడ, బంధువులకు దూరంగా ఉండి ప్రశాంతజీవనం గడుపుదామనే ఉద్దేశంతో వచ్చేశాను. సంగీత కచ్చేరీలను, ఇతర వ్యాసంగాలను మితం చేసుకున్నానన్నమాటే గాని, ఈ విద్యను ఎవరికో ఒకరికి చెప్పాలనే నిత్యమూ అనిపిస్తూంటుంది — ఆ అలవాటు పోగొట్టుకో లేక పోయాను. ఆత్మస్తుతి చేసుకోడానికి ఇక్కడికి రాలేదమ్మాయ్ ! మీ అబ్బాయికి సంగీతంపట్ల ఉన్న కుతూహలాన్ని చూచి, అది మీకు చెప్పటానికి వచ్చాను" అని అంటూ పొడిదగ్గు దగ్గి, కొద్దిసేపు ఆగారు ఆయన. అమృతపానం చేస్తున్నట్టుగా ఆయన మాటల్ని ఆకర్ణిస్తున్నది మీనాక్షి. ఆయన చెప్తున్నాడు :

"ఈ ఊరికి వచ్చాక ఇద్దరు అబ్బాయిలు సంగీ





మైథాన్ ఏసి భాక్రా డిసి 900 యమ్‌యమ్, 1200 యమ్‌యమ్.
1400 యమ్‌యమ్, 1500 యమ్‌యమ్



డీలక్స్ 400 యమ్ యమ్ టేబుల్ మోడల్
- తీసి తగిలించడానికి వీలైన గార్డ్
- కావలసినట్టు పెట్టుకోవడానికి వీలైన ఆసిలేటింగ్ హెడ్
- వుండవలసిన ఆకారంలో సమపాలుగా వుండే అల్యూమినియం బ్లేడ్లు
- మూడు తరగతుల స్పీడ్
- అనేక ఎనామిల్ రంగులలో

AEI

సీలింగ్ మరియు టేబుల్ పంకాలు

ప్రత్యేకమైన ఉపకరణాలతో ఎక్కువ శక్తితో, తక్కువ విద్యుచ్ఛక్తితో నడవ గలట్టు ప్రత్యేకంగా తయారు చేయబడి నవి ఎఈఐ సీలింగ్ మరియు టేబుల్ పంకాలు. నిపుణుల విజ్ఞతతో తయారు చేసిన ఎఈఐ పంకాలు ఇండియాలో కెల్ల విశేషంగా విద్యుత్ పరికరాలను సరఫరా చేసే పెద్ద కంపెనీకి చెందిన అనుభవశాలుర పర్యవేక్షణలో వుండ గలవు.

అసోసియేటెడ్ ఎలక్ట్రికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
[క్రౌన్ హౌస్, 13, రాజేంద్రనాథ్ ముఖర్జీ రోడ్, కలకత్తా.]
బ్రాంచీలు : బొంబాయి న్యూఢిల్లీ మద్రాసు, బెంగుళూరు, కోయంబత్తూరు, నాగపూర్

AEI-47A TEL

లం నేర్చుకుంటామంటూ నా దగ్గరకు వచ్చి అడిగారు. అప్పటినుంచి — అంటే రమారమి రెండు సంవత్సరాలనుంచి వాళ్లకు సంగీత శాస్త్రం బోధిస్తున్నాను. బజారుకు అవతల సత్యనారాయణస్వామి ఆలయం ఉంది. అక్కడ ప్రశాంతంగా బోధన కనుకూలంగా ఉంటుందని సాయంత్రం నాలుగు మంచి అయిదూ, ఆరుగంటలవరకు ఆ ప్రాంగణంలోనే నేర్పిస్తుంటాను. ఆ పిల్లలుకూడా శ్రద్ధతో నేర్చుకుంటున్నారు లెండి. అసలు సంగతి చెప్పన్నాను. మూడునెలలనుంచి ప్రతిరోజూ మీ అబ్బాయి అటువైపు వస్తున్నాడు కొందరు బడిపిల్లలతో కలసి. అందరూ అక్కడ గెంతుతుంటే, తను మాత్రం వచ్చి, నే నేలాచెప్తున్నదీ ప్రతిదినమూ ఆలకిస్తాడు. అతని ఓపికను, పాటకు కరిగే మనసుని చూసి, నాకుఆశ్చర్యంవేసింది. మొన్నొకనాడు మామూలుగా వచ్చి, మాలతీ—పందిరి క్రింద అరుగుపై కూర్చుని వింటున్నాడు. దగ్గరికి పిలిచాను. "ఏమయ్యా! ఇనాళ్లుగా వింటున్నావ్ కదా! ఒక పాట జ్ఞాపకం ఉంటే పాడు చూద్దాం" అన్నాను. అనటమే తరువాయి — ఎంత చక్కగా పాడాడనుకున్నారు? ప్రయత్నపూర్వకంగా అనిపించినా, కొందరు రాగాన్ని పట్టలేరు. అదంతా అతనికి ఆ కళపట్ల ఉన్న ఆసక్తి లెండి..... పూర్వజన్మ సుకృతం."

మీనాక్షి యావత్తూ విన్నది. అంతరంగంలో ఆనందాని కంతులేదు. "అవునండీ! వాడంతే. చిన్నప్పటినుండి పాట అంటే ప్రాణం. పూజ చేసుకునే వేళ ఏనైనా భక్తి—పాటలు, మంగళం పాడుకుంటుంటే ఎక్కడున్నా, వచ్చి దగ్గర చేరిపోయేవాడు. పసితనంలోనే వాడు పాట మాధుర్యాన్ని తెలుసుకున్నాడండీ!" అన్నది ఇనుమడించిన అభిమానంతో. మూర్తిగారు అన్నారు: "అది నేను తెలుసుకునే, అబ్బాయికి సంగీతం నేర్పాలని నిశ్చయించుకున్నాను తల్లీ! మీరు వద్దన్నారని యివాళ చెప్పాడు. అందుకని మీ ఉద్దేశ్యాన్ని తెలుసుకుందామని ఇక్కడకు రావలసివచ్చింది. ఏమంటారు?"

"మావంటివారికి ఈ విద్యలు అబ్బవని జంకుగా ఉంటుందిమాస్టరుగారూ!" అన్నది మీనాక్షి సన్నగా.

"అబ్బ! ఎంత మాట అన్నావు తల్లీ! అలా ఎప్పుడూ అనుకోకూడదు. మనం దేన్ని గాఢంగా కాంక్షిస్తామో, దాన్ని ఏనాటికైనా భగవంతుడు ఏదో ఒక రీతిగా ప్రసాదిస్తాడు.... ఇక్కడ హెచ్చుతగ్గు లేమిటి? చూడు తల్లీ! నీకు ఇంకా సంగీతం విషయం సరిగ్గా తెలియదు." మీనాక్షి మనసు చివుక్కుమన్నది. దేన్ని తను ప్రాణప్రదంగా ప్రేమించిందో, దాన్ని గురించే తనకు తెలియదంటున్నారు. తను సంగీతం కోసమని తపించిపోతూ, ఎన్ని తెలుసుకున్నది! ఆయన మాటలే నిజమై ఉంటే, ఈపాటికి తన కంఠంలో అమృతధునులే ప్రవహించి ధరిత్రి నంతటినీ హర్ష పులకాంకితం చేయకపోవునా? ఆయన మాటను మనసులో ఆపుతూ, "సరే, మాస్టరుగారూ! మీ ఇష్టం" అంది మీనాక్షి. లక్ష్మీనారాయణగారు ఉత్సాహంతో లేచి, "మీవాణ్ణి అయిదేళ్లలో మంచి సంగీత విద్వాంసుడిగా చేసే పూచీ నాది" అన్నారు. అంటూ, చిరునవ్వున్వి రామకృష్ణ—భుజం చరిచి వీధిలోకి నడిచారు. ఏభై అయిదేళ్ళ ఆయన విగ్రహం దూరమయ్యేవరకు చూసి, ఒక్కసారిగా రామకృష్ణను హృదయానికి హత్తుకుని వెక్కిళ్లను సరిపేసింది మీనాక్షి.

అప్పటివరకు నేరం చేసినట్లు తల వొంచుకు గుటకలు మింగుతున్న రామకృష్ణ—[illegible] కుదుటపడ్డది.

అది ఒక ప్రభాతం. దినానికి నాందీ వచనం పలుకుతున్న ప్రాతఃసమయం. పాలించడానికి వస్తున్న ద్యుమణి దరహాసాన్ని చూచి ధరణీతల మంతా మెచ్చబడుతున్నది. తెలియకనే జీవన తాపత్రయంలో పడి, కలకలమని చంచలంగా సంచరిస్తూ, ఆహారాన్వేషణ చేస్తున్న పక్షులు, అడ్డుపడుతున్న మనుష్యుల్ని చూచి మధ్యమధ్య విసుక్కుంటున్నాయి.

అటువంటి సుందరమైన సూర్యోదయాలను మీనాక్షి నలభై ఎనిమిదేళ్ల తన జీవితంలో ఎన్ని సార్లు చూచిందో! కానీ, ఈనాటికి ఆ వెలుగులను తన కళ్లల్లో నింపుకో గలుగుతున్నది. మీనాక్షి కళ్లు ఇప్పుడు నిర్మలమైన హాస—ముద్రను చూపుతూ, స్నేహభావాన్ని పుట్టిస్తాయి, అనుభవించక మరుగుపడిన ఆనందమంతా ఆమె మనసులో ఉప్పొంగి పోతున్నది. సముద్ర తరంగాలవలె ఉరకలు వేసే వయసులో కూడా ఆమె ఎక్కువ ఆనందంగా కనిపించేది కాదు. బాల్యంలోనూ, వైవాహిక జీవన ప్రారంభంలోను ఆమె కళ్లల్లో పొరడే నీడలు ఈనాడు లేవు. ఈనాటి మీనాక్షి పరిపూర్ణ హృదయంలో స్వచ్ఛమైన ఆనంద తరంగాలు ప్రవహించుతున్నాయి. వాటి తాకిడివల్ల ఆమె ముఖ—కమలం మరింత వికాసవంతమైంది. అపరిమితమైన గౌరవభావం కలిగి ఆమెను చూచినవారందరూ సన్నిహితులు కావాలని తాపత్రయ—పడతారు.

అంత ఆనందం, ఆ ఉద్రేకము, ఉత్సాహం ఎందుకని అని ఎవరూ ఆలోచించలేదు.

మీనాక్షికే తెలుసు తనలో మార్పు; అది ఎలా సంభవించిందో—

ఆమె తపస్సు ఫలించింది. మీనాక్షి ఎదలో ఎదగా, మదిలో మదిగా పెరిగిన రామకృష్ణ ఇప్పకవే, ఆమె హృదయాన్ని పుణికి పుచ్చుకో గలిగాడు. ఆమె భక్తి—పుష్పాన్ని భగవంతుడికి సమర్పించడానికి అతను పూజారి అయినాడు. రామకృష్ణ విఖ్యాతిగాంచిన సంగీత విద్వాంసుడు. పదేళ్ళ గురు—శుశ్రూష ఫలితంగా పొందిన సంగీత ప్రజ్ఞ దేశాంతరాలకు కూడా వ్యాపింపబోతుంది. అతని గానంలో సర్వ—జనీనత ఉంది. అదిగాక జనరంజకంగా పాడగలడు.

మీనాక్షి—సంగతి చెప్ప నవసరంలేదు. అతి మధురమైన ప్రణవనాదం ప్రతిదినం మందిరంలోనూ, మానసంలోనూ వినిపిస్తుంటే, మీనాక్షి హృదయం అనిర్వచనీయమైన భావ—పరంపరలో తేలిపోతున్నది. కొన్నాళ్ళవరకు గత జీవన భావనలు కలిగినప్పుడల్లా విషాదాన్నే నింపుకోగలిగిన ఆవిడ మనస్సులో నేడు వెదకి చూచినా, ఒక విషాద భావం కనిపించదు—పైగా గతించిన జీవితం తలుచుకుంటే, మాటలకందని సంతృప్తి కలుగుతుంది. తనను భగవంతుడు కరుణించాడని అనుకున్నప్పుడంతా, మీనాక్షి కళ్లు ఆర్ద్రమవుతాయి. ఆ కళ్లల్లో రవ్వంత గర్వం తొణికిసలాడి మరుక్షణంలో మటుమాయమవుతుంది—అంతేకానీ, ఆమె మొహంలో మునుపటి బెదురు లేదు. రామకృష్ణ—సంగీతం వలన మీనాక్షిలో మానసిక పరిణామం అలా జరిగింది. ఆమె హృదయస్థితి చెప్పాలంటే అసాధ్యం. 'విశ్వ విజయమే నా హస్తగతమయ్యె' అన్నట్టు ఆనందోద్దీపిత మనస్కురాలై ఉన్నది మీనాక్షి.

ఆ అచంచలమైన ప్రేమలో రామకృష్ణను కనురెప్పలలోనే కాపాడుకుంటుంది. అతనిపై ఈగ అయినా వాలకూడదు. అతని ఆరోగ్య విషయంలో ఎవరు అశ్రద్ధ చేసినా సహించలేదు ఆమె. అతను నిద్ర లేవగానే, వేడి నీళ్ళు తోడాలి స్నానానికి—తల దువ్వాలి; బట్ట లివ్వాలి—అన్నీ కాపాడుతుండమని దేవుణ్ణి నిరంతరం కోరుతుంది! భర్త—సేవ కూడా అంత దీక్షగా ఎప్పుడూ చేసి ఉండదు మీనాక్షి.

అదంతా చూసి రామకృష్ణ—భార్య సరస్వతి నవ్వుకుంటుంది. 'పసిపిల్లవాడిలా చేసుకుంటున్నారు' అని రామకృష్ణతో అంటుంది రహస్యంగా. రామకృష్ణ జీవిత సంగీతంలో మోహనరాగం ఆలపిస్తున్నాడు—అతను కూడా నవ్వుతాడు—'మా అమ్మ నన్నెంత ముద్దుగా చూస్తుంటే, నీకు అసూయగా ఉన్నట్టుంది; పోనీ, మీ అమ్మ దగ్గరికి పో రెండు రోజులపాటు' అంటాడు పరిహాసంగా. రామకృష్ణకి తను మీనాక్షి స్వంత కొడుకు కాడని తెలుసు. ఒకటి రెండు సార్లు ప్రస్తావిస్తే, అది ఏనాటి కథో ఆరంభించి అంతం చెప్పకుండానే దాటవేసేది ఆమె. ఆమెకిష్టంలేని దాన్ని తరచి తరచి అడగలేడు రామకృష్ణ. ఆ అవసరమూ లేకపోయింది. మీనాక్షి భర్త కూడా అప్పుడప్పుడు వేళాకోళంగా అంటాడు—'కొడుకు సేవలో నన్ను బొత్తిగా మరచి పోతున్నావ్ మీనా' అని. ఆయన మాటలో రామకృష్ణ స్వంత కొడుకు కాడని గుర్తు చేయడం తోస్తుంది. అది హాస్యదాల్లో [illegible].

అయినా దేనినీ [illegible] వాడు. [illegible] వారు బంధువులు, [illegible]

---

ప్రమాదాలు జరక్కుండా ఉండేందుకు తాయెత్తు కట్టుకున్నాడుట ఒక పెద్దమనిషి. తాయెత్తు అమ్మే వ్యక్తి, అతను స్వయంగా కారునడిపే అలవాటుందని తెలుసుకుని "అయ్యా! ఈ తాయెత్తు నలభయి మైళ్ళ వేగం మించితే పని చెయ్యదు!" అని చెప్పాడు.

కె. వి. ఎస్.

---





సోల్ ఏజంట్లు దాదా & కంపెని,
86 నైనప్పనాయకన్ వీధి, మద్రాసు—3


# జీవిత సంగీత

ప్రేమబంధంతో సన్నిహితులైనవారు. అందువా క్షణకాలం కలసిఉన్నదానికంటే, క్షణమైనా ఎవరిపై సద్భావం కలుగుతుందో, అదే అనుబంధయుత మైనది. వారిని వరులుగా ఎవరూ చూడలేరు. ఆంతర్యంలో దానికి ఒక దివ్య దృష్టి ఉంది.

* * *

"రామూ! ఆ కీర్తన పాడరా! వినిపిస్తావని వచ్చాను. ఉండుండు—ముందుగ ఈ కాఫీ తీసుకో. నువ్వు రాగాలాపన మొదలెట్టావంటే ఒక పట్టాన వదలవా?"

"పాడేముందు కాఫీ తాగితే, గొంతు పాడవు తుందమ్మా .... పోనీ, ఇలా తే."

"ఊఁ—ఏవిటి పాడమన్నావమ్మా యిక చెప్పు."

"అదే—ఎంత విన్నా తనివితీరదు నాకు. 'అపరాధము లన్నియు మన్నించి ఆదరింపవయ్యా' అని. ఎవరి కీర్తన అది? మరచిపోయాను ...."

"అది ఎన్నోసార్లు విన్నావు కదమ్మా! నే నెప్పుడూ వినిపించని కృతి పాడతాను; విను. తర్వాత నువ్వు చెప్పినది పాడవచ్చు—ఊఁ—కలిగియుంటే కదా కల్గును అనీ ...."

"అవును. మంచిది చెప్పావు కృష్ణా, నాలాంటి వారి కది భగవంతునితో హృదయ నివేదనలా ఉంటుంది."

"వినమ్మా. ఇది త్యాగరాజస్వామి చేసిన కీర్తన."

"అవును. నాకు తెలుసు."

"ఆఁ—నీ కేం తెలుసు .... మహా వచ్చినట్టు."

"చూడవే సరస్వతి! మీ ఆయన ఏమంటు న్నాడో—లోకంలో తనకన్నా మించిన విద్వాంసులు లేరనుకుంటున్నాడు—"

"సరస్వతినే అడగాలి; పత్ని ముద్దు. ఆ పేరు పెట్టి పిలవడమే సిగ్గు సిగ్గు. ఎలా నవ్వుకుని వెళ్ళిపోతున్నదో చూడమ్మా!"

"దానికి సంగీతం యిష్టమే గాని, పిచ్చి వ్యామోహము లేదు. నాకు సంగీతమే ప్రాణం. గానం విన్నప్పుడే నా హృదయం స్పందిస్తుంది. నాలో జీవరసం ప్రవహిస్తుంది. సంగీత—ప్రాప్తికోసం మనసులో ఒక యజ్ఞం చేశానురా! రామూ! అందుకే నువ్వు దొరికావు. నువ్వు వరప్రసాదుడవు."

"అవును. నాకు తెలుసమ్మా; పూర్తిగా తెలుసు.. పాడనా యిక:"

"కలిగియుంటే కదా .... కలుగును కామిత ఫల దాయకా ...."

"అమ్మా! కంట నీరు వచ్చిందా? త్యాగరాజు గారు అలానే వ్రాస్తారు. ఆయన కూడా మనలానే సాంసారిక జీవితంలో అనేక బాధలను, సమస్యలను ఎదుర్కొన్నారు. జీవిత పర్యంతమూ ఉండే హృదయ వేదననూ, ఆరాటాన్నీ ఆయన కృతుల మూలంగా శాశ్వతం చేశారు. మన స్థితి అలా ఉన్నప్పుడు మనమూ విచలితుల మౌతాం — కళ్ళు చెమరుస్తాయి. అందులో ఆశ్చర్యం లేదు."

"ఒకప్పుడైతే నా కన్నీరు దుఃఖాశ్రువులుగా ఎవరైనా అనుకున్నా పొరపాటేమీ ఉండదు సేను. కానీ, ఇప్పుడు అది కాదు. ఇవి ఆనందబాష్పాలు...

"రామూ! నేనొక గొప్ప సంగీత కళా కోవిదురాలినై ఉన్నా, నువ్వు నా ఎదుట పాడగా విన్న ప్పుడు కలిగే తృప్తినీ, అనంతమైన శాంతినీ పొందగలిగి ఉండునో లేదో అనుకుంటున్నాను ఇప్పుడు—అందుకనే ఒక్కటి చెప్తాను విను."

"—నువ్వు ఎంత జ్ఞానస్థి సంపాదించినా సంపాదించు. సాధక కీర్తి ప్రతిష్ఠలు ఆర్జించి కొద్దిగా గర్వించినా గర్వించు; మనసులో మాత్రమే. ఎంత నిగర్వులైన ప్రముఖులూ ఆత్మపరీక్షన చేసుకుంటూ, ఒకప్పుడైన మనలోనైన గర్వించక పోరు. దాన్ని ఎవరూ తప్పించుకోలేరు.— కానీ ఎప్పుడూ నీ సాటి కళాకారుల సామర్థ్యాలను చూసి అసూయపడి ద్వేషించకు. సమర్థులెందరో సంగీత సాహిత్యాన్ని సృష్టించి ఉన్నారు. వారి రచనల్లో గాని, పద్ధతుల్లో గాని దోషాలుంటే నీకు నచ్చక పోతే, అది వెల్లడించేటి నిష్కర్షంగా విమర్శించు. అంతేగాని, ఎప్పటికీ వారి సృష్టిని తృణీకరించకు. అలా కనుక జరిగితే, నీకు సంగీతమేగాని, పరమాత్ముడు అర్థం కాకపోవచ్చు."

"అంత చెప్పాలా? నాకు తెలియదూ. నీకు పుట్టినవాణ్ణి కాకపోయినా, అక్కడలా నీ కొడుకునే అనిపించుకుంటాను. అందరికీ!'

"రామూ! ఓ మాట! నువ్వర్థం చేసుకోవా అని చెప్పాను. ఎన్ని జన్మలనుంచి ఎంత తపస్సు చేశానో, నువ్వు నా కొడుకు. సరస్వతీ ఈ జన్మకింత భాగ్యం కలుగుతుందని కలలో నైనా — ఈ తల్లికే కష్టమూ కలిగించకుండా నా చేతుల్లోకి వచ్చి వాలావు."

"నే నొకటి అనుకుంటున్నానమ్మా!"

"ఏమిట్రా."

"నేను చెయ్యబోయే కీర్తనలకి నీ పేరుకి అంకితమిద్దామని అనుకుంటున్నాను."

"నా పేరేమిటి? ఏ రాముడికో, కృష్ణుడికో అంకితమిస్తే బాగుంటుంది."

"అయితే, నా పేరే పెట్టుకోవచ్చునే ఆఖరికి. నువ్వైనా నేనైనా ఒకటే అన్నమాట ఆలోచించలేక పోయావు. సరే, నా ఈ పాటకు తిరుగులేదిక."

"సరే లేరా! నీ మాటలా నవ్వొస్తుంది. నా పేరేమిటి మధ్య—లక్ష్మీకాంతమ్మ పేరు."

"అదే నేననబోయేది. పిల్లలందరి అత్తల్లే."

"అది సరే కాని, నిన్ను గురించి ప్రశంసిస్తున్నారు కుంటున్నారు రామూ! అమ్మా! నీ పేరు పట్టుకు అంత గోల చేశారు. ఆ ఖ్యాతి పెరిగిందా? తరిగిందా? అని."

"నా కెలా తెలుస్తుందమ్మా! నువ్వు మారు వేషంలో బయల్దేరి చూద్దాం."

"అలాగా?"

"వచ్చే నెల కలకత్తా వెళ్తానమ్మా! అక్కడి ఆంధ్ర సోదరులు ఆహ్వానించారు. ఎంత దూరం అయినా, అభిమానంతో ఆహ్వానిస్తే తిరస్కరించడానికి మనస్కరించదు."

"అంత దూరం వెళ్ళి.... ఊఁ...తిండీ, నిద్రా సరిగ్గా లేకుండా.. ఏమిటి బాబూ! నువ్వు దూరం వెళ్తే, నాకు మనసు మనసులో ఉండదురా!"

"భయమేమిటమ్మా! రెండురోజుల్లో ఇక్కడ ఉంటాను. తొమ్మిది గంటలకే కచ్చేరి ప్రారంభ మవుతుంది. ఒంటిగంటకల్లా పూర్తయిపోతుంది. అలా బండిఎక్కి ఇలా వచ్చేస్తా."

"సరేలే— నీతో వాదన చేసుకుంటూ కూర్చోటానికి సమయుంచాలటంలేదు. పద, భోజనానికి." (సశేషం)